# Mangalam Jaya Mangalam

# మంగళం జయ మంగళం

మంగళం జయ మంగళం మా నల్లనయ్యకు

మంగళం

మంగళం జయ మంగళం మా కృష్ణస్వామికి

మంగళం ||

శిరమునందున మెరయుచుండెడి నెమలిపింఛకు

మంగళం

శ్యామలాంగుని కరములందలి మధుర మురళికి

మంగళం ||

వనజదంమును ధిక్కరించెడి వదన శోభకు

మంగళం



TeluguRush.com

కరుణ రసమును చిందుచుండెడి కన్నుదోయికి

మంగళం ||

బ్రహ్మచే పూజింపబడిన చరణ యుగళికి మంగళం

జగములన్నియు కన్నతండ్రగు చక్కనయ్యకు

మంగళం ||

గోపికా గణ సేవితుడు శ్రీ గోవిందునకు మంగళం

రాధికా పరివేష్టితుండౌ రసేశ్వరునకు మంగళం ||



TeluguRush.com